వేసవి దుక్కులతో ప్రయోజనం

- చీడపీడల నివారణ
- అధిక పంట దిగుబడి
- సకాలంలో విత్తనాలు వేసుకునే అవకాశం


షాబాద్‌లో ట్రాక్టర్‌తో దుక్కి దున్నతున్న రైతు

షాబాద్: వేసవి కాలంలో దుక్కులు దున్నడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది.. తొలకరి మొదలయ్యే ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటి నుంచే సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది. వేసవిలో దుక్కులు దున్నడం వల్ల చీడపీడల నివారణతో పాటు పంట దిగుబడి పెరుగుతుంది. వేసవిలో చేపట్టాల్సిన పనులపై పలువురు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు చేస్తున్నారు.

అధిక దిగుబడికి మార్గం..

వేసవి కాలం దుక్కులు చేసుకోవడానికి సరిపడా తేమ ఉన్న చేనులో ట్రాక్టర్లు, ఎద్దుల నాగళ్లతో లోతుగా దున్నాలి. సుమారు 9 అంగుళాలకు తగ్గకుండా దున్నుకోవాలి. లోతుగా దున్నినప్పుడు నేలపై పొరల్లో ఉండే పురుగులు, తెగుళ్లను ఆశించే పురుగులు చనిపోయే అవకాశం ఎక్కువ ఉండడంతో పాటు నేలలో దాక్కునే క్రిమికీటకాలు ఎండల బారిన పడి నశిస్తాయి. దీంతో పంట సమయంలో పంటపై క్రిమికీటకాల ప్రభావం తక్కువ ఉండడంతో అధిక దిగుబడి వస్తుంది. అలాగే పంట పొలంలో కలుపు నివారించుకోవచ్చు. పొలంలో ఎక్కువగా తుంగ, గరిక, ఒలిపిడి వంటి కలుపు మొక్కలతో రైతులకు నష్టం ఏర్పడుతుంది. వేసవి దుక్కులు దున్నకోవడంతో కలుపు మొక్కల వేర్లు కాయలు, దుబ్బలు పెకిలిపోయి బయటకు వచ్చి ఎండకి ఎండిపోతాయి. ఎండిపోయిన వేర్లు, కాయలు, దుంపలను ఏరివేస్తే మంచి ఫలితం ఉంటుంది. లోతు దుక్కులు చేసుకుంటే తొలకరి వర్షంలోనే విత్తనాలు విత్తుకునే పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

పశువులు, గొర్రెల మందలు పెట్టడం...

గతంలో రైతులు ఎద్దులు, ఆవులు, బర్రెలు, గొర్రెలు, మేకలను రాత్రిళ్లు పొలంలో మందలు పెట్టే వారు. పశువుల మలమూత్రలతో సేంద్రియ ఎరువుగా మారి పంటలకు ఉపయోగపడేది. దీంతో రైతులకు ఎరువు ఖర్చు తక్కువగా ఉండేది. ప్రస్తుతం పశువులు తగ్గిపోవడంతో పంటలకు సేంద్రియ ఎరువు వాడకం తగ్గిపోతోంది.

రైతులకు అవగాహన కల్పించాలి



వేసవి దుక్కులతో కలిగే ప్రయోజనాలపై రైతులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పించాలి. గ్రామసభలు నిర్వహించి సాగులో తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు రైతులకు తెలియజేయాలి, అవగాహన లేక రైతులు నష్టపోతున్నారు.

-రాజశేఖర్‌రెడ్డి, రైతు లక్ష్మరావుగూడ

మంచి ఫలితాలు వస్తాయి...



వేసవి దుక్కులతో వర్షాకాలంలో మంచి ఫలితాలు వస్తాయి. లోతుగా దుక్కులు దున్నుకునేందుకు ఆసక్తి చూపాలి. వేసవి దుక్కులతో పొలంలోని చీడపీడ పురుగులు నశించి పంట దిగుబడి పెరుగుతోంది. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.

-వెంకటేశం, వ్యవసాయ అధికారి, షాబాద్

క్లుప్తంగా

ఆర్థిక సాయం అందజేత


బాధిత రైతుకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

కేశంపేట: మండలంలోని బోధునంపల్లిలో కుమ్మరి బాలరాజ్ పాడి ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందింది. దీంతో బుధవారం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల 5వేలు, ఎస్ఆర్ఐ గోగు వెంకట్‌నారాయణరెడ్డి 10వేలు, మాజీ జెడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు 5వేలు, పిప్పల శేఖర్ మూడువేలు, బీరప్ప రెండు వేల చొప్పున ఆర్థిక సహాయం రైతుకు అందజేశారు. కార్యక్రమంలో లేమామిడి గ్రామ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, బోధునంపల్లి ఉప సర్పంచ్ పాండు, వెంకటయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పాడిగేదె మృతి


మృతి చెందిన పాడిగేదె

కేశంపేట: పిడుగుపడి పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలోని బోధునంపల్లి శివారులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుమ్మరి బాలరాజ్ పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. మంగళవారం రాత్రి పిడుగు పడడంతో పాడిగేదె మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారుగా 80వేల ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. దాతలు రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

మండల వైద్యాధికారి డాక్టర్ అమ్రిత జోసెఫ్


అధికారులు, ప్రజాప్రతినిధులకు కల్పిస్తున్న అమ్రిత జోసెఫ్

కొందుర్గు: గుండెపోటు వచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ అమ్రిత జోసెఫ్ అన్నారు. బుధవారం కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ మండల శాఖల అధికారులకు సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు. గుండెపోటుతో బాధపడుతున్న వారిని గుర్తించి వెంటనే వారిని ఛాతిపై నొక్కాలని, దీంతో రక్తప్రసరణ బాగా జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ఆంజనేయులు, మహేష్‌బాబు, ఎంపీఓలు లాలయ్య, విజయ్‌కుమార్, చౌదరిగూడ ఎంపీపీ యాదమ్మ, కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ శీల, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేశంపేటలో 3 సెం.మీ వర్షపాతం


దెబ్బతిన్న మామిడి పంటను చూపుతున్న రైతు

కేశంపేట: మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు వేములనర్వలో అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డికి చెందిన నలుగు ఎకరాల మామిడితోటకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. మామిడి కాయలు రాలి పోయాయని రైతులు చెప్పారు. పంట నష్టం విలువ మూడు లక్షల వరకు ఉంటుందని వాపోయారు. అలాగే, గ్రామానికి చెందిన రమేష్ మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. మండలంలో 33.6 ఎంఎం (3 సెంటీమీటర్లు) వర్షపాతం నమోదు అయినట్లు ఎంపీహెచ్ఓ కళ్యాణి తెలిపారు.

మణికంఠకు నందిశంకర పురస్కారం

కుల్కచర్ల: ఆది శంకరాచార్యుల జయంతిని పురస్కరించుకుని నగరంలో శ్రీ త్రినయన కళానిలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కుల్కచర్లకు చెందిన మడపతి మణికంఠకు నంది శంకర పురస్కారాన్ని బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ అందజేశారు. ఏటా శంకరాచార్యులు జయంతి సందర్భంగా పురోహిత చేస్తున్నవారిలో వారి సేవలను బట్టి కొందరిని ఎంపిక చేసి, ఈ పురస్కారాన్ని అందజేయడం ఆనవాయితీగా వస్తోంది.

మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట


మాట్లాడుతున్న జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి

జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి, మత్స్యశాఖ అధికారి జేడీ సుకీర్తి

షాబాద్: మత్స్యకారుల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, మత్స్యశాఖ అధికారి జేడీ సుకీర్తి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో మండలంలో కొత్తగా మంజూరైన కక్కులూర్, అంతారం, నాగర్‌కుంట, తాళ్లపల్లి, నాందర్‌ఖాన్‌పేట్ గ్రామాలకు చెందిన మత్స్యకారుల నూతన సంఘాలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులకు తగిన ప్రోత్సాహం అందిస్తుందన్నారు. మిషన్ కాకతీయతో చెరువుల మరమ్మతులు చేయించి అటు వ్యవసాయం ఇటు మత్స్యసంపద పెంచేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో చేపల మార్కెట్ల స్థలం, ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మత్స్యకారులకు ప్రత్యేక బ్యాంకుల ద్వారా రుణాలు ప్రభుత్వం తరపున అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు లింగం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్. వెంకటయ్య, సంఘం నాయకులు వెంకటయ్య, మాసయ్య, బాల్‌రాజ్, బాల్‌రాజ్, జనార్దన్, పోచయ్య, నర్సింహులు, తదితరులున్నారు.

ఆర్ఐ అవినీతిపై విచారణ జరిపించాలి


ఏఓకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశం

చేవెళ్ల: మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ అవినీతిపై విచారణ జరిపించాలని అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ తౌఫిక్‌కు అంబేడ్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఆర్ఐపై విచారణ జరిపించాలని కోరుతూ వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని సర్వే నెం.311లో ఉన్న ప్రభుత్వ భుములను రైతుల నుంచి తిరిగి తీసుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇందుకు బదులుగా రైతులకు కొంత భూమిని కేటాయిస్తూ వారికి యాజమాన్య హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం పట్టాలు అందజేసిందన్నారు. ఈ పట్టాల కోసం రికార్డు తయారు చేసే క్రమంలో మండల ఆర్ఐ విజయ్‌కుమార్ పలువురి రైతుల వద్ద లక్షల్లో డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగిగా చేయాల్సిన పనికి లంచాలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు. ఆర్ఐపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతి, షాబాద్ మండల కార్యదర్శి చెర్లగూడెం నర్సింహులు, రైతులు సత్తయ్య, లలిత, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం నమోదు చేసుకోండి

చేగూరు పీఏసీఎస్ చైర్మన్ అశోక్


వరి పంటను పరిశీలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ అశోక్ తదితరులు

నందిగామ: రెండు, మూడు రోజులుగా ఈదురు గాలులతో కూడిన వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను వ్యవసాయ శాఖలో నమోదు చేసుకోవాలని చేగూరు పీఏసీఎస్ చైర్మన్ గొర్లపల్లి అశోక్ సూచించారు. మండలంలోని నర్సప్పగూడ శివారులో బుధవారం వర్షానికి దెబ్బతిన్న వరి పంటను సర్పంచ్ గోవిందు, అశోక్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. మండలంలో కురిసిన వర్షాలకు గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. పంట నష్టపోయిన రైతులు తమ పంట వివరాలు, విస్తీర్ణం తదితర వివరాలను వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు కృషి చేస్తుందని చెప్పారు. పంటలను పరిశీలించిన వారిలో ఏఈఓ రవి, రైతులు గోవిందు శ్రావన్‌కుమార్, కావలి రవి, గోవిందు బాలప్ప తదితరులు ఉన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ


చిరు వ్యాపారులకు గొడుగులు అందజేస్తున్న నాయకులు

మొయినాబాద్: చిరు వ్యాపారులను ఆదుకునేందుకు రంజిత్‌రెడ్డి ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషకరమని ఎంపీపీ జీవంత్ అన్నారు. బుధవారం మండలంలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ వద్ద ఉండే చిరు వ్యాపారులకు రంజిత్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండుటెండల్లో చిలుకూరు టెంపుల్ వద్ద వ్యాపారం చేసుకునే వారికి ఎంపీ రంజిత్‌రెడ్డి పెద్ద మనస్సుతో గొడుగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గతంలో కూడా పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారని అదే స్ఫూర్తితో మునుముందు అనేక సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు ఎంపీ రంజిత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, బీఆర్‌ఎస్ నాయకులు చెన్నయ్య, భిక్షపతిగౌడ్, రాంచందర్, నర్సింహాగౌడ్, తదితరులు ఉన్నారు.

బీఎస్పీ చేవెళ్ల అధ్యక్షుడిగా చందు


నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

చేవెళ్ల: బహుజన రాజ్యం రావాలంటే బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి విజయార్య క్షత్రియ అన్నారు. బుధవారం బీఎస్పీ జిల్లా పార్టీ కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడిగా చేవెళ్లకు చెందిన గాజులగూడెం చందు, నియోజకవర్గం ఇన్‌చార్జిగా రాజా మహేంద్రవర్మలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాలతో నియోజకవర్గాల కమిటీలను నియమిస్తున్నట్లు చెప్పారు. పార్టీలో ప్రస్తుతం ఇతర పోస్టుల్లో కొనసాగుతున్న వీరికి పదోన్నతులుగా ఈ పదవులను అప్పగిస్తున్నట్లు చెప్పారు. జిల్లా, నియోజకవర్గస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పి.లింగం, ప్రధాన కార్యదర్శి మహేశ్‌చారిలు ఉన్నారు.

ఇంటింటికి సీపీఐ


కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

కొందుర్గు: పేదలను కొట్టి కార్పొరేట్ సంస్థలకు పంచిపెట్టే నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు అన్నారు. బుధవారం కొందుర్గులో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక పేదల ఆస్తులు తగ్గిపోయి ధనవంతుల ఆస్తులు పెరిగిపోతున్నాయని, కార్పొరేట్ రాజ్యం నడుస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఇంటింటికి తెలియజేసేందుకు మోదీ హఠావో.. దేశ్‌కి బచావో నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగయ్య, నాయకులు వెంకటేష్, షకీల్, శ్రీను, చెన్నయ్య, మహ్మద్, ప్రమీల, జ్యోతి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బంట్వారం: రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డును బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ రంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని చెప్పారు.

మైనార్టీ బంధు అమలు చేయాలి

ధారూరు: దళితులకు దళితబంధు అమలు చేస్తున్నట్లుగా ముస్లింలకు మైనార్టీ బంధు పథకాన్ని ఇవ్వాలని బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్.. తర్వాత విస్మరించారని ఆరోపించారు. ఇప్పటికైనా 12శాతం రిజర్వేషన్‌తో పాటు మైనార్టీ బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

ఎమ్మెల్యే కాలె యాదయ్య


అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్‌రూరల్: అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని ఆయన రాసిన భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడతామని ఎమ్మెల్యే కాలె యాదయ్య, రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాలల చైర్మన్ గౌరీసతీష్‌లు అన్నారు. బుధవారం మండలంలోని ఎత్‌మార్‌పల్లిలో సర్పంచ్ నవనీతరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కాలె యాదయ్య, గౌరీ సతీష్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నంలు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయహో అంబేడ్కర్ అంటూ నినాదాలు చేస్తూ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవనీత నాయకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభివృద్ధికి భారత రాజ్యంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేడ్కర్‌ని ఆయన అడుగుజాడల్లో మనందరం నడుస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏ కార్యక్రమాలు నిర్వహించిన కులమతాలకు అతీతంగా ఉత్సవాలను జరుపుకున్నప్పుడే ప్రజలకు ఎంతో ఆనందం కలుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు దర్శన్, నాయకులు సత్యనారాయణ, మహేందర్‌ముదిరాజ్, మాలయాదయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అంబేడ్కర్ సంఘం అభిమానులు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే ‘బలగం’

ఎంపీపీ రవీందర్ యాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

షాద్‌నగర్‌రూరల్: బీఆర్‌ఎస్ పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో మరింత బలోపేతం అవుతుందన్నారు. అధినేత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ప్లీనరీ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడం అభినందనీయమన్నారు. ప్లీనరీ సమావేశం విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా ఎమ్మెల్యే నాయకత్వంలో ఇదే స్ఫూర్తితో పని చేస్తామని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకూ తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. పార్టీ కోసం పని చేసే నాయకులకు పదవులు స్వచ్ఛందంగానే వస్తాయనే విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ గణేష్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, చేగూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ విఠల్, నాయకులు శ్రీనివాస్, యాదగిరి, అంచరాజు, రాధాకృష్ణ యాదవ్ శ్రీకాంత్, రాజశేఖర్, నవీన్, అశోక్ పాల్గొన్నారు.

కంటి వెలుగుతో లబ్ధి

సర్పంచ్ కుర్వ జయమ్మ


కంటి వెలుగును ప్రారంభిస్తున్న సర్పంచ్, ప్రతాప్‌రెడ్డి

షాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముద్దెంగూడ గ్రామ సర్పంచ్ కుర్వ జయమ్మ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ముద్దెంగూడలో వైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, వైద్య సిబ్బంది గోపాల్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, తదితరులున్నారు.

రేపటి నుంచి కార్యదర్శుల సమ్మె

కొందుర్గు: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లేడ్ చౌదరిగూడ మండల పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీపీ యాదమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషన్ పీరియడ్ పూర్తయినప్పటికీ రెగ్యులర్ చేయడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా తాము ఈ నెల 28వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామన్నారు.

CHANGE OF NAME
I, BASANI VENKATA RAMANA D/o THOMAS REDDY, R/o 11-44 SUNDARAPURAM, KESHAMPET R.R Dist.509408.T.S. Changed My name as KOLASANI RAMANA (After) marriage W/o K.Chandra Shekar Reddy 3-69 Budda Samudram - Thimmajipet, Nagarkurnool - 509301. TS.

క్రీడలతో మానసికోల్లాసం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శంకర్

కొందుర్గు: క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు మానసికోల్లాసం పెంపొందుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం రావిర్యాలలో బుధవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల యువకుల్లో దాగిఉన్న క్రీడానైపుణ్యం బయటికి వస్తుందన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ఇలాంటి టోర్నమెంట్లు మంచి వేదికలని, వీటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, కావలి రాజు, నాయకులు సత్యనారాయణరెడ్డి, రామ్‌రెడ్డి, అశోక్, రవికుమార్, నర్సింలు, దీక్షిత్ రెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు తీరని అన్యాయం

వైఎస్సార్‌టీపీ నాయకుడు శీలం శ్రీను


టీ-సేవ్ కార్యక్రమానికి తరలివెళ్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరిగిందని వైఎస్సార్‌టీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శీలం శ్రీను పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన టీ- సేవ్ కార్యక్రమానికి వైఎస్సార్‌టీపీ నాయకుడు శ్రీను ఆధ్వర్యంలో నేతలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆరోపించారు. బిస్వాల్ కమిటీ ప్రకారం వెంటనే 1లక్షా 91వేల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి హామీని తుంగలో తొక్కారని ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలను మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైదరాబాద్ తరలిన వారిలో వంశీరెడ్డి, ఫైజాన్‌అలీ, శివ, సంతోష్, ప్రదీప్ ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.80 వేలు విరాళం

కుల్కచర్ల: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం దాస్యానాయక్ తండాలో స్వయంబు పంచముఖ ఆంజనేయస్వామి వార్షికోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి తాము వ్యక్తిగతంగా సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. అనంతరం ఆలయ అభివృద్ధికి రూ.80వేలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ నాయక్, ఎంపీటీసీ మౌనిక, నాయకులు హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.